# NS1 – 111

B.A. DEGREE EXAMINATIONS : : MARCH ,2023
FIRST SEMESTER
PART – I (B)
GENERAL TELUGU
Paper-I : PRACHEENA TELUGU KAVITVAM
(New Regulations 20-21)

**Time:3 Hours** **Max. Marks: 75**

1. క్రింది వానిలో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యం రాయండి. 1x 8=8

అ) ఉత్తమమధ్యమాధమనియోగ్యత బుద్ధి నెరింగి వారి నా
యుత్తమమధ్యమాధమనియోగములన్ నియమించితే నరేం
ద్రోత్తమ ! భృత్యకోటికి ననూనముగా దగు జీవితంబు లా
యత్తము సేసి యిత్తె దయ నయ్యయి కాలము దప్పకుండగన్.

(లేదా)

ఆ) రాజగృహంబుకంటె నభిరామముగా నిలు గట్టి గూడ దే
యోజ నృపాలు డాకృతికి నొ ప్పగువేషము లాచరించు నే
యోజ విహారముల్ సలుప నుల్లమునం గడువేడ్క సేయు నే
యోజ విదగ్ధు డై పలుకు నొద్దులకుం దగ దట్లు చేయగన్.

II ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించండి. 1x3=3

1. ధరణీ నాథ------------------ దనుకకయుండన్.

2. ప్రమథగణము ------------------- కనిరి శంభు.

III. క్రింది వానిలో నాలిగింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. 4x3=12

1. కృతము దలంచి ప్రాణములు విడుతురనిన్
2. పురుషార్థమునకు హాని పుట్టుకయున్నే
3. బలుసాకు దినియైన బ్రదుకగలము
4. జనుల పొందు లెస్స
5. నన్ను బన్ను దక్షు బట్టి తెచ్చెదన్

6. వార్త యందు జగము వర్థిల్లుచున్నది

IV. . క్రింది వానిలో నాలిగింటికి సమాధానాలు రాయండి. 4x3=12

1. వార్త ప్రాముఖ్యతను రాయండి.

2. సీత రావణుని తెగడిన విధము.

3. రాజులు చేయకూడని దోషాలను తెలపండి.

4. పారిపోతున్న సైన్యానికి నరసింహరాజు చెప్పిన ధైర్య వచనాలేవి?

5. దక్షుని కోసం వెదుకుతూ ప్రమథనాధులు చేసిన పనులేవి ?

6. ధౌమ్యుడు పాండవులకు ధర్మోపదేశం ఎందుకు చేశాడు ?

V. ఈ క్రింది వ్యాస ప్రశ్నలలో మూడింటికి సమగ్రంగా సమాధానాలు రాయండి. 3x8=24

1. దక్షయజ్ఞం పాత్యభాగ కథను రాయండి.

2. నారదుడు ధర్మరాజుకు చెప్పిన రాజనీతిని తెల్పండి.

3. ధౌమ్యుడు పాండవులకు చెప్పిన సేవాధర్మాలను వివరించండి.

4. పలనాటి బెబ్బులి కథాంశాన్ని రాయండి.

5. సీతారావణ సంవాదం సారాంశాన్ని రాయండి.

VI అ) క్రింది వానిలో నాలిగింటిని విడదీసి సంధులు రాయండి. 4x1=4

1. దేవాలయము

2. రాజేంద్రుడు

3. రాముడతడు

4. అణ్వస్త్రము

5.దివ్యౌషధము

6. మనశ్శాంతి

ఆ) క్రింది వానిలో నాలిగింటికి విగ్రహ వాక్యము, సమాసములు రాయండి. 4x1=4

1. రాజగృహము
2. భీమార్జునులు
3. అసాధ్యము
4. ముక్కంటి
5. ముల్లోకములు

6. గంగానది

ఇ ) క్రింది వానిలో ఒక పద్యానికి అలంకారాన్ని గుర్తించి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. 1x4=4

1. తానెంత యాప్తుడైన మ
హీనాయకు సొమ్ము పాము నెమ్ములుగా లో
నూనిన భయమున బారయక
మానిన గా కేల కలుగు మానము బ్రతుకున్

2. లోకాలోకములో గల
చీకటి యెల్ల నొకపొడవు సేకొనియెనొ నా
నాకాశ మదరి వచ్చె మ
హాకాళి మహాభయంకరాకారముతోన్

ఈ) క్రింది వానిలో ఒకదానికి గణవిభజన చేసి యతిని గుర్తించి అది ఏ పద్య పాదమో తెల్పండి. 1x4=4

1. కొడుకుల్ పుట్టరటంచు నే డ్తురవివేకుల్ జీవనభ్రాంతులై
2. వదలక బుద్ధి నంతరరివర్గము నోర్చి జితేంద్రియుడు వై